ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

- వైష్ణవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ప్రజలు


హాలియా : శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


మిర్యాలగూడ : అవంతీపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

మిర్యాలగూడ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని శనివారం మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తిప్పన విజయసింహారెడ్డి, తహసీల్దార్ హరిబాబులు స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్‌బాబు, ప్రశాంత్, రాంప్రసాద్, పద్మయ్య, రామకోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, రాంబాబు, నాగయ్య, రామాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శ్రీకోదండ రామాలయం, శ్రీ అలివేలు మంగాపద్మావతి సమేతా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకదాశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం ద్వార స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిర్యాలగూడ అర్బన్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఉత్తర ద్వారం నుండి దర్శనం కోసం భక్తులు ఉదయం తెల్లవారుజామునుంచే బారులుదీరారు. మండలంలోని అవంతీపురంలో గల శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తమసీల్దార్ హరిబాబు, డాక్టర్ శకత్‌బాబు, డాక్టర్ ప్రశాంత్, రాంప్రసాద్, పద్మయ్య, రామకోటేశ్వర్‌రావు, సత్యనారయణ, శ్రీనివాసరావు, రాంబాబు, నగయ్య, రామాచార్యులు, పూజారి రాధాకృష్ణచార్యుల పాల్గొన్నారు.

హాలియా : వైకుంఠ ఏకాదశి సందర్భంగా అనుముల మండలంతో పాటు, పట్టణంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. హాలియా పట్టణంలో షిర్డీ సాయిమందిరం, భక్తాలయ స్వయంభూ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, సీతారామచంద్రస్వామి ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవర్ధనా రాఘువాచార్యులు, మనోజ్ పాండ్యన్, వెంకటాచార్యులు, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్త యాదవ్ భక్తులు పాల్గొన్నారు.

భక్తిభావం పెంచుకోవాలి

త్రిపురారం : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో ఆలయ పూజారి జీడికంటి నరేంద్రచార్యులు వారి సమక్ష్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంతర్భంగా ఉత్తద్వార దర్శణంలో రాముల వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, విష్ణుకుమార్, సైదులు భక్తులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకోని నందికొండలోని వైష్ణవ ఆలయాల్లో ఉత్సవ విగ్రహాలను వెలుపల ఉంచి ఉత్తరద్వార దర్శనానికి అవకాశం కల్పించారు. హిల్‌కాలనీలోని రమాసహితసత్యనారాయణస్వామి ఆలయంలో భక్తులు వేకువజాముననే వచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం వ్రతాలు చేశారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వరనగర్‌లో వేంకటేశ్వరస్వామి దేవాయలంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామినవారిని దర్శించుకున్నారు. చింతపల్లిలోని శ్రీ షిర్డీ సాయి నాథుడి దేవాలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లోని గుట్టపై ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.

కొండమల్లేపల్లి : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దేవాలయంలో భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలోని మల్లెలగట్టుపై ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయం, రామాలయం, వాసవీ మాత ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి, గీతా జయంతిని పురస్కరించుకోని ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో గాయత్రి యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఊరె జనార్ధన్, సత్యనారాయణ, చంద్రమౌళి, ప్రతాప్‌రెడ్డి, పాండరయ్య, రాచమళ్ల నర్సింహా, దాచేపల్లి వెంకటేశ్వర్లు, జగదీశ్వర్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ అర్బన్ : వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు


మిర్యాలగూడ అర్బన్ : ఉత్తరద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు


నాగార్జున సాగర్ : ఉత్తరద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు


మిర్యాలగూడ టౌన్ : శ్రీ కోదండ రామాలయంలో..


త్రిపురారం : రాముల వారిని దర్శించుకుంటున్న ఎంపీపీ పాండమ్మ, తదితరులు


మిర్యాలగూడ టౌన్ : ఆలయంలో ఉత్తరద్వార దర్శనానికి బారులుదీరిన భక్తులు


చింతపల్లి : మాల్ వెంకటేశ్వరనగర్‌లోని..


కొండమల్లేపల్లి : ఉత్తరద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

క్లుప్తంగా

ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శనివారంతో ముగిసాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతిని దోనియాలకు చెందిన లెవల్ వారియర్స్, రెండో బహుమతిని అంగడిపేట యువసేన, మూడో బహుమతిని మాదాలబండతండా, నాల్గో బహుమతిని అంగడిపేట సన్‌రైజర్స్ గెలుచుకున్నారు. విజేతలకు నగదు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, వీరమల్ల పరమేష్, ప్రకాశ్, ప్రభుదాస్, సంజయ్, వినోద్, సన్నీ, నెల్సన్, గోవర్ధన్, నరేష్, కోటి పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలపై వివరాలు సమర్పించాలి

పెద్దవూర : మండల పరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలపై వివరాలు ఇవ్వాలని మిర్యాలగూడె ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అనేక అంశాలపై రివ్యూ చేసి మాట్లాడారు. ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో నిర్వహించే సమావేశానికి అన్ని పెండింగ్ బిల్లులను సమర్పించాలని పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యలు లేకుండా పరిష్కరించుకోవాలని కోరారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్‌ఐలు శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఆర్టీసీ డీఎంకు వినతి

మిర్యాలగూడ టౌన్ : రద్దైన ఆర్టీసీ బస్‌ను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ శనివారం ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్‌కు మిర్యాలగూడ మండలం జప్తీవీరప్పగూడెం గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ బస్ గ్రామానికి నడిచేదని, ఆదాయం రావడం లేదని బస్సును రద్దు చేశారని, తిరిగి ఆ బస్సును పునరుద్ధరించాలన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

హాలియా : హాలియా మున్సిపాలిటీ పట్టణంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ హాలియా మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 11వ వార్డులోని ముత్యాలమ్మ గుడిబజార్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నాణ్యతతో సీసీ రోడ్లు పనులు జరిగేందుకు పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

గణితంలో పట్టు సాధించాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు చిన్ననాటి నుంచే గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్‌లో ఉన్నత విద్యలో శిఖరాలకు చేరుతారని ఎంఈఓ బాలాజీనాయక్, రూరల్ సీఐ నరసింహారావు లు అన్నారు. పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో గల ఢిల్లీ వరల్డ్ స్కూల్లో శనివారం రామానుజం జయంతి సందర్భంగా గణిత మారథన్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ లక్ష్మికుమార్, రమాదేవి, మంజుల పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ

మాడుగులపల్లి : మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన క్రైస్తవులకు శనివారం స్థానిక పరిశుద్ధాత్మ సువార్త సంఘం చర్చిలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం తరఫున క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. పేదక్రైస్తవులు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్ధేశంతో ప్రభుత్వం వారికి క్రిస్మస్ కానుకలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్యరాజు, తహీసీల్దార్ జమీరొద్దీన్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, సర్పంచ్ గోవిందరెడ్డి, ఎంపీటీసీ రాధ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మ, ఆర్‌ఐ రేణుక తదితరులు పాల్గొన్నారు.

బైక్ దగ్ధం

అడవిదేవులపల్లి : సాంకేతిక కారణంగా బైక్ దగ్ధమైన సంఘటన శనివారం మండలంలోని ముదిమాణిక్యం వద్ద చోటు చేసుకుంది. ఎస్‌ఐ హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం పెద్ద తండకు చెందిన పానుగోతు బాలు అనే వ్యక్తి అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో బైక్‌పై చేపల వేటకు వచ్చాడు. తన బైక్‌ను కృష్ణనది ఒడ్డు పుష్కరగాటు వద్ద నిలిపి చేపలు పట్టేందుకు వెళ్లాడు. దీంతో సాంకేతిక లోపంతో బైక్ దగ్ధమవుతూ పొగ కమ్ముకుంది. దీన్ని గమనించిన చేపలు పట్టే వారు గుర్తించి అక్కడికి వచ్చే సరికి బైక్ దగ్ధం పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలంకు చేరుకున్న ఎస్‌ఐ బాధితుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు బాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జీఓ నంబర్ 46ను రద్దు చేయాలి

మిర్యాలగూడ టౌన్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించే జీఓ నంబర్ 46ను తక్షణమే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లో తీసుకొచ్చిన జీఓ నంబర్ 46తో హైదరాబాద్, రంగారెడ్డి, మెడ్చల్ జిల్లాల విద్యార్థులకు మాత్రమే అధిక మేలు జరుగుతుందన్నారు. 50శాతం ఉద్యోగాలు ఈ జిల్లాల వారికే కేటాయించారని, దీని వలన గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ జీఓ వలన చాల మంది యువకులు సొంత రాష్ట్రంలోనే స్థానికేతరులుగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 50శాతం పోస్టులు కేవలం ఈ జిల్లాల వారికి ఇవ్వడం అన్యాయం అన్నారు. గతంలో మాదిరిగానే నియమకాలును చేపట్టి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి సన్మానం


ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని హాలియా కిరాణ అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ నూతన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పూల బోకేను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు చిట్టిప్రోలు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మంచుకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి వీరమల్ల రవికుమార్, ఉపాధ్యక్షుడు బూరుగు కుమార్, గౌరవ అధ్యక్షుడు కరుణాసాగర్, ముఖ్య సలహాదారు వెంకటేశ్వర్లు, సహాయ సలహాదారుడు చీదళ్ల బొగ్రయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్, చిట్టిప్రోలు వేణు, సముద్రాల దామోదర్ పాల్గొన్నారు.

పెద్ద నర్సింహ మృతి పార్టీకి తీరనిలోటు

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు పెద్దనర్సింహా మృతి పార్టీకి తీరనిలోటు అని ఎసీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అంజయ్యనాయక్, పల్లె నర్సింహా, రంగారెడ్డి, సులోచనా, కిన్నెర యాదయ్య, వెంకట్రాములు, అంజనేయులు, పాల్గొన్నారు.

వేములపల్లి అభివృద్ధికి కృషిచేయాలి


సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ వేములపల్లి మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పుట్టల సునీత అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతీ సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి పేదవారికి చేర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో గాకుండా ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలను ప్రతి అర్హులకు అందేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. మొదటిసారిగా సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్‌లకు ఇది చివరి సమావేశం కావడంతో ఎంపీపీ ఆధ్వర్యంలో వారందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, ఏఈలు ఆదినారాయణ, చిన్నినాయక్, సాయిరెడ్డి, నాగరాజు, వైద్యాధికారి సుచరిత, ఏఓ రుషేంద్రమణి, పశువైద్యాధికారి సందీప్, ఏపీఓ మిరాజొద్దీన్, ఏపీఎం అనూక్, సర్పంచ్‌లు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిర్ర మల్లయ్యయాదవ్, రాజు, మజ్జిగపు పద్మ, అనిరెడ్డి నాగలక్ష్మీ, దేశిరెడ్డి లక్ష్మీ, సాయిని సైదులు, రామచంద్రు, ఝాన్సీ, ఎంపీటీసీలు పల్లా వీరయ్య, చైతన్య, శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత


గరుడాద్రి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, తదితరులు

పెద్దఅడిశర్లపల్లి : దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని గరుఢాద్రి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు న్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. వేంకటేశ్వరస్వామి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, ఎంపీపీ జాన్‌యాదవ్, శిరాందాసు కృష్ణయ్య, బిక్కునాయక్, లక్ష్మియాదయ్య, శ్రీనుయాదవ్, అశోక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : అనుముల మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన రువ్వా వినోద్‌కుమార్ తండ్రి రువ్వా సాంబయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రువ్వా సాంబయ్య ను పరామర్శించాడు. బాధిత కుటుంబబ సభ్యులకు తనవంతుగా రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాంబయ్యకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రానికి చెందిన ఇరిగి వెంకటమ్మ కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతుంది. వెంకటమ్మకు ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకునే స్తోమత లేకపోవడంతో సాగర్‌లోని ప్రభుత్వ కమలానెహ్రూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు పగడాల సైదులు శనివారం ఆమెను పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మృతి చెందిన, అనారోగ్యతంతో బాధపడుతున్నా ఆ కుటుంబాలకు తనవంతుగా ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఇరిగి నాగయ్య, కనకయ్య, శ్రీను, సైదమ్మ, రాము, ప్రశాంత్ ఉన్నారు.

డిండి : మండల కేంద్రానికి చెందిన తోకల దేవేందర్ ఈ ఏడాది ఆగస్టులో అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే ఆయన పదో తరగతి క్లాస్‌మేట్స్ శనివారం మృతుడి భార్య శివలీలకు రూ.60వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో జంగయ్య, సురేష్, సమ్మద్, రమేష్, ఖలీల్, ఆంజనేయులు, జ్యోతి, రాధిక, శ్రీలత, సంధ్య, ఉమాబాయి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో అయ్యప్పస్వామి మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు సురేష్‌శర్మ, నాయుడు గురుస్వాముల వేదమంత్రోత్సవాల మధ్య అయ్యప్పస్వామి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నీది రమణకుమార్, సన్నిది వివేక్, మాదిరెడ్డి సతీష్‌రెడ్డి కన్నెస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గురుస్వాములు దేశిడి శేఖర్‌రెడ్డి, యాదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, అనంతసాయి, దేవేందర్‌రెడ్డి, సురేందర్‌సింగ్‌లతో పాటు గురుస్వాములు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ యుజవన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం మిర్యాలగూడలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన బీసీ యువజన సంఘం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవుల్లో మంత్రివర్గంలో సగభాగం కేటాయించాలన్నారు. గత ప్రభుత్వం బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుందని, పూర్తి స్థాయిలో విస్మరించిందన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేష్ గౌడ్, అర్లపూడి శ్రీనివాస్, నర్సింహ, చిలకల మురళి, గంగాధర్, నరేష్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు


కొండమల్లేపల్లి : సంస్కృతి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

హాలియా : ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని టైం స్కూల్ డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక టైం స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ క్యారెల్స్ వెలిగించారు. వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు శాంతక్లాజ్ వేశాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ కత్తి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సంస్కృతీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంతక్లాజ్ వేషధారణలతో అలరించారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని విద్యా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే స్టాన్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పశువుల పాక ఏర్పాటు చేసి అందులో బొమ్మల కొలువు ఏర్పాటు చేసి జీసస్ జన్మదిన విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం ఎస్‌ఐ వీర శేఖర్, హన్యా నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : స్థానిక న్యూకిడ్స్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంతాక్లాస్, దేవదూతల వేషధారణలో ఆకట్టుకున్నారు. కేక్‌కట్ చేసి విద్యార్థులు స్వీట్లు పంపిణీ చేశారు. ఒకరికొకరు క్రిస్మస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ నర్సింహా, ఉపాధ్యాయులు నాగరాజు, రజియా, మంగాదేవి, హుస్సేన్, నాగమణి, నిహారిక, హాసిని, ఆమని, మల్లిక పాల్గొన్నారు.

పెద్దవూర : సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని న్యూకిడ్స్ పబ్లిక్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేశారు. క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేశారు. శాంతక్లాజ్ వేషధారణలోని విద్యార్థి పలువురిని ఆకర్షించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రషీద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు రేపటి తరానికి ఆశాజ్యోతులు


అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

పెద్దఅడిశర్లపల్లి : ఆడపిల్లలు రేపటి తరానికి ఆశాజ్యోతులు అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. శనివారం గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు, లింగవివక్ష, భ్రూణహత్యలు, ఆడిల్లలపై అరాచకాలు జరిగితే 1098, 100, 181 హెల్ప్‌లైన నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్యవివాహాలపై వ్యాసరచనా పోటీలు నిర్వహించారు. అనంతరం ఆడపిల్లలను రక్షించుకుందాం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభుదాసు, సిరాజుల్‌హుస్సేన్, వెంకటయ్య, పద్మ, జయంతి, అలివేలు తపాల్గొన్నారు.

27న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని సూచించారు.